క్లుప్తంగా

పాత పింఛన్ విధానం అమలు చేయాలి

మందస: పాత పింఛన్ విధానం అమలు చేయాలని ఏపీసీపీఎస్ఈఏ నాయకులు కోరారు. మండలంలోని హరిపురంలో బుధవారం జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ విశాఖలో ఫిబ్రవరి నాలుగో తేదీన పాత పింఛన్ విధానం సాధనకై సంగ్రామ దీక్ష నిర్వహిస్తున్నామన్నారు. అనంతరం పోస్టర్‌ను ఆవిష్కరించారు.

అభివృద్ధి పనులకు భూమిపూజ



అభివృద్ధి పనులకు భూమిపూజ చేస్తున్న దృశ్యం

కంచిలి: తలతంపర గ్రామంలోని ఒకటో వార్డు పరిధిలో పంచాయతీ నిధులతో బోరు ఏర్పాటు, మరో వీధిలో 100 మీటర్లు సిమెంటు నిర్మాణ పనులకు స్థానిక సర్పంచ్ దొలాయి జగబంధు బుధవారం భూమిపూజ చేశారు. స్థానిక ఎంపీటీసీ సభ్యుడు బృందావన్‌సాహు, వార్డు సభ్యుడు మోహన్‌బిసాయి, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

జోరుగా జలజీవన్ పనులు



పైపులైన్ పనులను ప్రారంభిస్తున్న దృశ్యం

టెక్కలి రూరల్: జలజీవన్ మిషన్ పథకం ద్వారా ఇంటింటికీ కుళాయిలు ఏర్పాటు చేసే పనులు జోరుగా జరుగుతున్నాయి. ఇప్పటికే కొన్ని ప్రాంతాల్లో కుళాయి పాయింట్లను ఏర్పాటు చేసి మంచినీటిని సరఫరా చేస్తున్నారు. నర్సింగపల్లి పంచాయతీ పరిధి జగన్నాథపురం గ్రామంలో పైపులైన్ పనులను స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకుడు మెండ భాస్కరరావు బుధవారం ప్రారంభించారు.

రక్తదానం చేసి.. ప్రాణం నిలిపి..



రక్తదానం చేస్తున్న రాకేష్‌రెడ్డి

కాశీబుగ్గ: ఆపదలో ఉన్న గర్భిణికి యువకుడు రక్తదానం చేసి ఆదర్శంగా నిలిచాడు. వివరాల్లోకి వెళితే.. మహేంద్రగిరి పర్వత ప్రాంతానికి చెందిన సవర జ్యోతి ప్రసవం కోసం పలాస ప్రభుత్వ సామాజిక ఆస్పత్రిలో బుధవారం చేశారు. అయితే ఆపరేషన్ సమయానికి 'ఓ' పాజిటివ్ రక్తం అవసరమైంది. ఈ విషయం తెలుసుకున్న పలాస మండలం శాశనాం గ్రామానికి చెందిన సీరపు రాకేష్‌రెడ్డి ఆస్పత్రికి వెళ్లి స్వచ్ఛందంగా రక్తదానం చేసి ఆదర్శంగా నిలిచారు.

తక్షణసాయం అందజేత



తక్షణ సాయం అందజేస్తున్న ఎంపీపీ నిమ్మన దాస్

సోంపేట: జింకిభద్ర గ్రామానికి చెందిన తెలుకుల వేణు మంగళవారం మృతి చెందాడు. ఆయన కుటుంబాన్ని ఎంపీపీ నిమ్మన దాస్, సర్పంచ్ తామాడ పద్మావతి బుధవారం పరామర్శించారు. అనంతరం వైఎస్సార్ బీమా ద్వారా తక్షణ సాయంగా మంజూరైన పది వేల రూపాయలను వేణు కుటుంబ సభ్యులకు అందజేశారు. అలాగే గ్రామంలో ఇటీవల మృతి చెందిన వనమాల నారాయణ కుటుంబాన్ని కూడా పరామర్శించారు. ఉపసర్పంచ్ సాహుకారి జానీ, గ్రామస్తులు తామాడ చంద్రశేఖర్, పెద్ద కోట అనంత్ ఉన్నారు.

ఎన్‌ఎంఎంఎస్ స్కాలర్‌షిప్‌కు ఎంపిక



కీర్తనను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

సంతబొమ్మాళి: దండుగోపాలపురం జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన ఎనిమిదో తరగతి విద్యార్థిని సిడి కీర్తన ఎన్‌ఎంఎంఎస్ స్కాలర్‌షిప్‌నకు ఎంపికైనట్టు ప్రధానోపాధ్యాయుడు కె.చైతన్య బుధవారం తెలిపారు. విద్యార్థినికి ఏటా రూ. 12 వేలు చొప్పున ఇంటర్ వరకు ఐదు సంవత్సరాలపాటు ఉపకార వేతనాన్ని ప్రభుత్వం అందజేస్తోందన్నారు. ఈ సందర్భంగా కీర్తనను హెచ్‌ఎంతోపాటు ఉపాధ్యాయులు భాస్కరరావు, వీరభద్రరావు, లక్ష్మీకాంతం, తిరుపతిరావు, ఆదికేశవరెడ్డి తదితరులు అభినందించారు.

కులగణన సర్వే పరిశీలన

కోటబొమ్మాళి: మండల వ్యాప్తంగా కులగణన సర్వే జోరుగా సాగుతోంది. కొత్తపేటలో బుధవారం చేపట్టిన సర్వేను టెక్కలి డీఎల్‌డీవో అలివేలు మంగమ్మ బుధవారం పరిశీలించారు. పంచాయతీ కార్యదర్శులు నిర్మల, మొబినిహా, మహిళా పోలీస్ స్వాతి ఉన్నారు.

మహిళల సంక్షేమం సీఎం జగన్‌తోనే సాధ్యం



మహిళలకు చెక్కును అందజేస్తున్న చైర్‌పర్సన్ విజయ తదితరులు



సంబరాల్లో పాల్గొన్న మహిళలు

- జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ
- ఇచ్ఛాపురంలో సందడిగా ఆసరా సంబరాలు

ఇచ్ఛాపురం/ఇచ్ఛాపురం రూరల్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే మహిళల సంక్షేమం సాధ్యమని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్, వైఎస్సార్‌సీపీ ఇచ్ఛాపురం నియోజకవర్గ ఇన్‌చార్జి పిరియా విజయ అన్నారు. ఇచ్చిన మాట నెరవేర్చి, నాలుగు విడతల్లో ఆసరా పథకం కింద మహిళలకు ఆర్థిక స్వావలంబన కల్పించి మహిళా పక్షపాతిగా నిలిచారన్నారు. ఇచ్ఛాపురంలోని వైఎస్సార్ విజయ ప్రస్థానం వేదిక వద్ద మండలం, మున్సిపాలిటీ పరిధిలోని డ్వాక్రా లబ్ధిదారులతో నాలుగో విడత ఆసరా సంబరాలను బుధవారం సందడిగా నిర్వహించారు. ఆ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఆసరా, చేయూత, ఇళ్ల పట్టాలు, రిజర్వేషన్లలో మహిళలను భాగస్వామ్యం చేసిన ఘనత సీఎం జగన్‌కే దక్కిందన్నారు. నిరంతరం మహిళల అభ్యున్నతికి కృషి చేస్తున్న ఆయనకు రానున్న ఎన్నికల్లో అండగా నిలవాలని, ఫ్యాన్ గుర్తుపై ఓటువేసి ఆయన రుణం తీర్చుకోవాలని పిలుపునిచ్చారు. గతంలో చంద్రబాబు లేనిపోని హామీలిచ్చి వాటిని అమలు చేయకుండా మహిళలను మోసం చేయగా.. సీఎం జగన్ అన్నింటా మహిళలకు పెద్దపీట వేయడంతోపాటు ఇచ్చిన హామీలను నేరవేర్చారన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 558 సంఘాలకు రూ. 440.31 లక్షలు, మండలంలోని 988 సంఘాలకు రూ. 648.31 లక్షలు వైఎస్సార్ ఆసరా నాలుగో విడత ద్వారా రుణమాఫీ జరిగిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సీఎం జగన్ చిత్రపటానికి మహిళలతో కలిసి చైర్‌పర్సన్ క్షీరాభిషేకం చేశారు. అలాగే లబ్ధిదారులకు చెక్‌ను అందజేశారు. కార్యక్రమంలో రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరావు, ఎంపీపీ బోర పుష్ప, జెడ్పీటీసీ సభ్యురాలు ఉప్పాడ నారాయణమ్మ, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్లు ఉలాల భారతీదివ్య, లాభాల స్వర్ణమణి, వైస్ ఎంపీపీ దున్న గురుమూర్తి, మున్సిపాలిటీ పార్టీ కన్వీనర్ బలివాడ ప్రకాశరావు పట్నాయక్, జేసీఎస్ కన్వీనర్లు సాలిన ఢిల్లీరావు, ఆశి పురుషోత్తమరెడ్డి, కౌన్సిలర్లు నీలాపు లక్ష్మి, పల్లంటి మధుమూర్తి, సుగ్గు ప్రేమ్‌కుమార్, చిడిపోతు జగన్, చాట్ల తిరుపతి, కాళ్ల దేవరాజు, కారంగి మోహనరావు, చాట్ల లోహిదాసు, నీలాపు ఢిల్లీ, సర్పంచ్‌లు గజ్జు ఢిల్లీరావు, కారంగి త్రినాథ్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ఎస్.రమేష్, ఏపీఎం ప్రసాద్, మెప్మా సీఎంఎం రామారావు, నీలాపు లక్ష్మి, సాలిన ఢిల్లీ, ప్రకాశరావుపట్నాయక, కాళ్లదేవరాజు, సత్యం, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఎంపీటీసీ సభ్యులు, మండల, మున్సిపాలిటీ అధికారులు పాల్గొన్నారు.

వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకున్నాను



నాపేరు కె.చంద్రమ్మ. పురపాలక సంఘం 9 వార్డులోని బాబాసాయి మహిళా సంఘంలో సభ్యురాలుగా ఉంటున్నాను. మెయిన్‌రోడ్‌లో పండ్ల వ్యాపారం చేస్తూ జీవనం సాగిస్తున్నాను. వైఎస్సార్ ఆసరా ద్వారా రూ.10,500తో పాటు బ్యాంక్ లింకేజీ రుణం అందుతుంది. దీంతో పండ్ల వ్యాపారాన్ని మరింత అభివృద్ధి చేసుకున్నాను. సీఎం జగన్‌కు రుణపడి ఉంటాను.

స్వల్ప మార్పులతో బడ్జెట్ ఆమోదం



మాట్లాడుతున్న చైర్‌పర్సన్ రాజలక్ష్మి

ఇచ్ఛాపురం: మున్సిపల్ కౌన్సిల్ సభ్యుల సూచనల మేరకు స్వల్ప మార్పులతో పురపాలక సంఘం 2024–25 ఆర్థిక సంవత్సరం వార్షిక బడ్జెట్‌ను చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి ఆమోదించారు. పురపాలక సంఘం కార్యాలయం ఆవరణలోని కౌన్సిల్ సమావేశ మందిరంలో చైర్‌పర్సన్ అధ్యక్షతన వార్షిక బడ్జెట్ సమావేశం బుధవారం జరిగింది. ఈ సమావేశంలో గతేడాది సవరించిన బడ్జెట్ ముగింపు నిల్వను 2024–25 వార్షిక బడ్జెట్ అంచనా ప్రారంభ నిల్వ 1,70,27,346 రూపాయలుగా నిర్ణయించారు. గతేడాది సాధారణ, మూలధన నిధుల రాబడి రూ. 16,85,62,000 కాగా ఈ ఏడాది 21,03,58,000గా అంచనావేశారు. ఈ సందర్భంగా బడ్జెట్‌పై అభ్యంతరాలను తెలియజేయాలని మున్సిపల్ చైర్‌పర్సన్ సూచించారు.. ఇందులో భాగంగా మున్సిపాలిటీ ప్రజల అవసరాలైన మంచినీరు, శానిటేషన్, లైటింగ్, రోడ్లు వంటి అత్యవసర పనులకు అత్యధిక ప్రాధ్యాన్యత ఇవ్వకుండా అనవసరమైన వాటికి అధిక ప్రాధాన్యం ఇవ్వడం సరికాదని, అంచనా బడ్జెట్ మున్సిపాలిటీకి ఆదాయం చేకూరేలా ఉండాలంటూ మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్లు లాబాల స్వర్ణమణి, ఉలాల భారతిదివ్య, పలువురు కౌన్సిల్ సభ్యులు సూచించారు. అనంతరం నిర్వహించిన పది అంశాలతో కూడిన సాధారణ సమావేశంలో అభివృద్ధి పనులకు కౌన్సిల్ సభ్యులు ఆమోదం తెలిపారు. మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ ఏర్పాటు అంశంపై న్యాయపరమైన సలహాలు తీసుకుంటామని చెప్పా ఆ అంశాన్ని వాయిదా వేస్తున్నట్లు చైర్‌పర్సన్ ప్రకటించారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ఎస్.రమేష్ పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు మరింత వేగవంతం



అధికారులతో సమీక్షిస్తున్న దువ్వాడ శ్రీనివాస్

- వైఎస్సార్‌సీపీ టెక్కలి ఇన్‌చార్జి దువ్వాడ శ్రీనివాస్

టెక్కలి: టెక్కలి నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో అభివృద్ధి పనులను మరింత వేగవంతం చేయాలని ఎమ్మెల్సీ, వైఎస్సార్‌సీపీ టెక్కలి నియోజకవర్గ ఇన్‌చార్జి దువ్వాడ శ్రీనివాస్ అన్నారు. టెక్కలిలోని తన కార్యాలయంలో రెవెన్యూ, పంచాయతీరాజ్, ఆర్‌అండ్‌బీ, ఆర్‌డబ్ల్యూఎస్ తదితర విభాగాల అధికారులతో బుధవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సంక్షేమ పథకాల విషయంలో ఎక్కడా ఎటువంటి ఆటంకాలు లేకుండా లబ్ధిదారులకు మేలు జరిగేలా చూడాలన్నారు. మిగిలిన అభివృద్ధి పనుల విషయంలో నిర్లక్ష్యం లేకుండా పనులు వేగవంతం చేయాలని పేర్కొన్నారు. ఎక్కడైనా ఇబ్బందులు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా నియోజకవర్గంలో వేల కోట్ల రూపాయలతో చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఎక్కడా అడ్డంకి లేకుండా చూడాలన్నారు. నాయకులు బి.మురళి, వై.చక్రవర్తి, కె.జగన్నాయకులు, వై.మన్మథరావు, టి.ఫాల్గుణరావు, ఎ.శ్రీనివాస్, ఎస్.మోహన్ ఉన్నారు.

మున్సిపల్ చైర్మన్‌కు అభినందనలు



గిరిబాబును అభినందిస్తున్న కౌన్సిలర్లు, నాయకులు

కాశీబుగ్గ: పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీలో పలు అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేసేలా మున్సిపల్ చైర్మన్ బళ్ల గిరిబాబు కృషి చేశారు. దీంతో తన చాంబర్‌లో పలువురు నాయకులు బుధవారం కలిసి చైర్మన్ ప్రత్యేకంగా అభినందించారు. జంట పట్టణాల్లో కేటీరోడ్డు విస్తరణ పనులను రూ. నాలుగు కోట్లతో పూర్తి చేయించి వినియోగంలోకి తీసుకువచ్చారు. చైర్మన్‌ను అభినందించిన వారిలో మున్సిపల్ వైస్ చైర్మన్ బోర కృష్ణారావు, ప్రభుత్వ విప్ శంకర్ పండా, సీహెచ్‌సీ చైర్మన్ డబ్బీరు భవానీశంకర్, పార్టీ జిల్లా వాణిజ్యవిభాగం అధ్యక్షుడు, కౌన్సిలర్ బెల్లాల శ్రీనివాసరావు, పార్టీ పట్టణ యువజన అధ్యక్షుడు పోతనపల్లి హరిప్రసాద్, కౌన్సిలర్ పిచ్చుకల అజయ్, సవర సోమేశ్వరరావు, కోఆప్షన్ సభ్యుడు రోణంకి శ్రీనివాసరావు, మాజీ కౌన్సిలర్ బదకల తుంబేసు, నాయకులు తూముల శ్రీనివాసరావు ఉన్నారు.

473 మందికి వైద్య పరీక్షలు



మందులు పంపిణీ చేస్తున్న వైద్యసిబ్బంది

ఇచ్ఛాపురం: మున్సిపాలిటీ పరిధిలోని రత్తకన్న మున్సిపల్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడత వైద్య శిబిరాన్ని బుధవారం నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ ఎస్.రమేష్ శిబిరాన్ని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా 473 మందికి డాక్టర్లు వైద్య పరీక్షలు చేసి మందులు అందజేశారు. కార్యక్రమంలో వైద్యులు ఎం.అఖిల్ మనోహర్, బి.శ్రీకన్య, సీహెచ్ ప్రమీల, కె.సాయిమనోజ్, ఆర్.శ్రీను, వార్డు కౌన్సిలర్ జగన్నాయకులు పాల్గొన్నారు.

ఎంఈవోకు సత్కారం



ఎంఈవో అప్పారావు దంపతులను సత్కరిస్తున్న ఉపాధ్యాయులు

ఇచ్ఛాపురం రూరల్: మండల విద్యాధికారిగా కురమాన అప్పారావు వరుసగా రెండేళ్లు జిల్లా ఉత్తమ అధికారిగా అవార్డు తీసుకోవడం ఆయన సేవలకు కొలమానమని మండల ఉపాధ్యాయ సంఘ ప్రతినిధులు కొనియాడారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ అవార్డు తీసుకున్న అప్పారావును స్థానిక ఎంపీడీలో కార్యాలయంలో ఉన్నత, ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలకు చెందిన ఆపస్, వైఎస్సార్‌టీఎఫ్, ఏపీటీఎఫ్, యూటీఎఫ్, పీఆర్‌టీయూ, ఏపీసీటీఎస్ఈఏ, డీటీఎఫ్ ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు బుధవారం ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. కార్యక్రమంలో ఎమ్మార్సీ సిబ్బంది పాల్గొన్నారు.

పలాస చేరిన పాదయాత్ర

కాశీబుగ్గ: తమ సామాజికవర్గాన్ని బీసీల్లో చేర్చాలని కోరుతూ తెలగ సంఘ నాయకుడు పల్లంట వెంకట రామారావు చేస్తున్న పాదయాత్ర బుధవారం పలాస చేరుకుంది. కోసంగిపురం జంక్షన్ వద్ద పలాసకు చెందిన తెలగ సంఘం నాయకులు ఆయనకు సంఘీభావం తెలిపారు.

పలాస ఎంపీడీవోకి బదిలీ

పలాస: పలాస ఎంపీడీవో ఎన్.రమేష్‌నాయుడు విజయనగరం జిల్లాకు బదిలీ అయ్యారు. ఈయన స్థానంలో ఈవోఆర్డీవోగా ఇక్కడ పనిచేసిన మెట్ట వైకుంఠరావుకు ఇన్‌చార్జి బాధ్యతలను అప్పగించారు.

గ్యాస్‌ను సరఫరా చేయాలని వినతి



వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

పలాస: ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం నిర్వహణకు ప్రభుత్వమే గ్యాస్ సరఫరా చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎస్.గణపతి కోరారు. ఈ మేరకు పలాస ఎంఈవో శ్రీనివాసరావుకు బుధవారం వినతిపత్రం అందజేశారు. మధ్యాహ్నం భోజనం అమలుకు అన్ని సదుపాయాలు కల్పించాలని, ప్రమాదబీమా వర్తింపజేయాలని కోరారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు పి.భూదేవి, బి.శకుంతల, పుణ్యవతి, పి.సావిత్రి, మహాలక్ష్మి, పద్మ, రూపావతి ఉన్నారు.

టీడీపీకి ఇవే చివరి ఎన్నికలు



చాకిపల్లిలో కార్యకర్తలతో మాట్లాడుతున్న దువ్వాడ శ్రీనివాస్

- వైఎస్సార్‌సీపీ టెక్కలి ఇన్‌చార్జి దువ్వాడ

టెక్కలి: టీడీపీకి త్వరలో జరగనున్నవే చివరి ఎన్నికలని ఎమ్మెల్సీ, టెక్కలి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి దువ్వాడ శ్రీనివాస్ అన్నారు. టెక్కలి నియోజకవర్గంలో అచ్చెన్నాయుడు అడ్రస్ పూర్తిగా గల్లంతు కావడం తథ్యమని చెప్పారు. తిర్లంగి, పోలవరం, పెద్దసాన, పరశురాంపురం, కె.కొత్తూరు, చాకిపల్లి, బొప్పాయిపురం పంచాయతీల పరిధిలో బుధవారం విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. టీడీపీతో పాటు ప్రతిపక్షాలన్నీ ఏకమై వచ్చినా రానున్న ఎన్నికల్లో రాష్ట్రంతో పాటు టెక్కలి నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ విజయ ఢంకా మోగించడం ఖాయమన్నారు. ఈ ఎన్నికలతో టెక్కలి నియోజకవర్గంతో పాటు నిమ్మాడలో ప్రజలకు అచ్చెన్నాయుడు పీడ వదిలిపోవడం ఖాయమన్నారు. రాజకీయ నాయకుల ప్రమేయం లేకుండా పేద, సామాన్య వర్గాలకు మంచి చేస్తున్న సీఎం వైఎస్ జగన్‌కు మరోసారి ముఖ్యమంత్రిని చేయడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని దువ్వాడ పేర్కొన్నారు. నాయకులు కె.అజయ్, టి.కిరణ్, యు.విశ్వనాథం, ఎస్.మోహన్, కె.సూర్యం, ఎస్.కృష్ణారావు, బి.ఉదయ్, బి.బలుసు, బి.కూర్మారావు, బి.డిల్లేశ్వరరావు, డి.లక్ష్మణరావు, ఎల్.వనమమ్మ, కె.రవికుమార్‌గాంధీ, లిమ్మారావు, వి.తవిటయ్య, చుక్క గున్నమ్మ, పి.దేవి ఉన్నారు.

గ్రామాభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం



పనులకు శంకుస్థాపన చేస్తున్న నాయకులు

మందస: గ్రామాభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని ఎంపీపీ డొక్కరి దానయ్య అన్నారు. కొత్తపల్లి పంచాయతీ పరిధి ముకుందపురం గ్రామంలో శ్మశానవాటిక, సామాజిక భవనం నిర్మాణ పనులకు బుధవారం శంకుస్థాపన చేశారు. మంత్రి సీదిరి అప్పలరాజు ప్రత్యేక కృషితో అభివృద్ధి పనులు మంజూరవుతున్నాయన్నారు. రాబోయే ఎన్నికల్లో మళ్లీ వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకోవడానికి కృషి చేయాలన్నారు. సాంకేతిక కారణాలతో మూత పడిన పాఠశాలను తిరిగి తెరిపించడానికి అధికారులతో చర్చలు జరిపారు. సర్పంచ్ సేనాపతి దివ్య, వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు అగ్గున్న సూర్యారావు, కోఆప్షన్ సభ్యుడు యవ్వారి నాగేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యుడు కర్రి తిరుమల, సేనాపతి ఈశ్వరరావు, పార్టీ అధ్యక్షుడు పైల నారాయణరావు, నాయకులు కర్రి వెంకటరావు, మార్పు కృష్ణ, ఎ.సుధాకర్, బాడ జానకమ్మ, దాసరి లోకేశ్వరి, కుదల్ల బాబురావు, బాడ భాస్కరరావు, గౌరహరమహంతి, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

బోరుబావులు మంజూరు చేయాలని వినతి



నాయకులకు వినతి పత్రం అందజేస్తున్న రైతులు

సోంపేట: వ్యవసాయ బోరుబావులు మంజూరు చేయాలని బెంకిలి గ్రామానికి చెందిన పొందర కుల రైతులు కోరారు. ఈ మేరకు జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ, మాజీ ఎమ్మెల్యే సాయిరాజ్‌లకు బుధవారం వినతి పత్రం అందజేశారు. సరైన వర్షాలు లేక ప్రస్తుతం ఉన్న బావుల్లోని నీరు పంటలకు సరిపోవడం లేదన్నారు. సుమారు 50 కుటుంబాలు మూడు నుంచి పది సెంట్ల భూమిని సాగుచేసుకుని జీవనాధారం పొందుతున్నట్టు పేర్కొన్నారు. బోరుబావులు మంజూరు చేసి ఉచిత విద్యుత్ సరఫరా అందజేసే విధంగా కృషి చేయాలని కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో రైతులు పొందర రఘునాథం, త్రినాథ్, బృందావనం, కృష్ణారావు, మోహన్ ఉన్నారు.

ఉపాధ్యాయుడికి ఘన వీడ్కోలు



అప్పారావు మాస్టారుకు వీడ్కోలు పలుకుతున్న విద్యార్థులు

కాశీబుగ్గ: కాశీబుగ్గ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎస్ఏ తెలుగు ఉపాధ్యాయులుగా పనిచేసి బుధవారం ఉద్యోగ విరమణ చేసిన బీర అప్పారావు మాస్టారుకు అరుదైన గౌరవం దక్కింది. పాఠశాల నుంచి అర కిలోమీటరు వరకు వెయ్యి మంది విద్యార్థులు, ఉపాధ్యాయులు ఘనంగా వీడ్కోలు పలికారు. అంతకుముందు అప్పారావు, రమా దంపతులను సత్కరించారు. కార్యక్రమంలో డీఎస్పీ లక్ష్మి జాయల్, పలాస–కాశీబుగ్గ మున్సిపల్ వైస్ చైర్మన్ మీసాల సురేష్‌బాబు, షీప్‌అండ్‌గోట్ సంఘ జిల్లా చైర్మన్ రాపాక చిన్నారావు, మున్సిపల్ కమిషనర్ టి.నాగేంద్రకుమార్, హెచ్‌ఎం చిన్నంనాయుడు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ



కంచిలి: ట్యాబ్‌లను అందజేస్తున్న ఎంపీపీ దేవదాస్‌రెడ్డి



టెక్కలి: చాకిపల్లి విద్యార్థులకు ట్యాబ్‌లు అందజేస్తున్న దృశ్యం

కంచిలి: విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి అన్నారు. డోలగోవిందపురం జడ్పీ ఉన్నత పాఠశాల ఎనిమిదో తరగతి విద్యార్థులకు మంజూరైన ట్యాబ్‌లను బుధవారం పంపిణీ చేశారు. వీటిని సక్రమంగా వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు లడ్డు కేశవపాత్రో, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఉప్పాడ రమేష్, ఉపాధ్యాయ సిబ్బంది, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

చాకిపల్లిలో..

టెక్కలి: చాకిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 38 మంది విద్యార్థులకు ప్రధానోపాధ్యాయురాలు ఎం.అనురాధ ఆధ్వర్యంలో సర్పంచ్ వి.తవిటయ్య చేతుల మీదుగా ట్యాబ్‌లను అందజేశారు. స్కూల్ కమిటీ చైర్మన్ వై.ఆదిలక్ష్మి పాల్గొన్నారు.

క్రీడా విజేతలకు అభినందనలు



క్రీడాకారులను అభినందిస్తున్న దృశ్యం

ఇచ్ఛాపురం రూరల్: నియోజకవర్గస్థాయిలో ఆడుదాం–ఆంధ్రా క్రీడల్లో భాగంగా ఖోఖో, కబడ్డీ పోటీల్లో రాణించి జిల్లాకు ఎంపికైన పూర్వ విద్యార్థులను డొంకూరు ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు బుధవారం సత్కరించారు. జిల్లా, రాష్ట్ర స్థాయిలో విజయం దక్కించుకోవాలని ప్రధానోపాధ్యాయురాలు జి.సరోజిని అన్నారు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆరోగ్యశ్రీ కార్డులు పంపిణీ

కోటబొమ్మాళి: కోటబొమ్మాళి మేజర్ పంచాయితీ 1, 2 సచివాలయాల పరిధిలో కొత్తగా మంజూరైన ఆరోగ్యశ్రీ కార్డులను సర్పంచ్ కాల్ల సంజీవరావు లబ్ధిదారులకు బుధవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో వెటర్నరీ ఏడీ మంద లోకనాథం, నాయకులు తోట సింహాచలం, వైద్య సిబ్బందిఉన్నారు.